# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు





# నోవహు మరియు గొప్ప జలప్రవాహము

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus

దత్తత చేసుకున్న వారు: M. Maillot; Tammy S.

అనువాదము చేసినవారు: పూసల రాజు

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2012 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



నోవాహు ఒక్కడు మాత్రమై దేవునిని
ఆరాధించేవాడు. తక్కినవారంతా దేవునిని
అసహ్యించుకొని మరియు తిరస్కరించినవారే.
ఒక దినమున, ఒక దిగ్భ్రాంతికరమైన మాటను
దేవుడు పలికెను. ఈ దుష్ట ప్రపంచాన్ని
నాశనము చెసెదనని, దేవుడు
నోవహుకు
చెప్పెను. నీ యొక్క
కుటుంబము మా త్రమే
రక్షించబడును.

ఒక గొప్ప జలప్రవాహము వచ్చి భూమిని ముంచునని దేవుడు నోవహును హెచ్చరించెను. “నోవహుకు దేవుడు ఆజ్ఞాపించినది ఏమనగా! నీ కుటుంబమునకు, అన్ని జంతువులకు సరిపడినంత చెక్క ఓడను నిర్మించమనెను,” దేవుడు నోవహుకు ఇచ్చిన కచ్చితమైన సూచనలతో తీరుకలేనివాడాయెను.





ఆ ఓడను నోవహు ఎందుకు
చేస్తున్నాడో వివరించినప్పుడల్లా
ప్రజలు ఆయనను
హేళన

చేసియుండియుండవచ్చును.
అయిననూ అతడు ప్రజలందరికి
దేవుని గూర్చి చెబుతూనే
ఉండేవాడు.



నోవహుకు గొప్ప విశ్వాసము గలవాడు. జలప్రవాహము ఇంతకముందు ఎన్నడు రానప్పటికి అతడు దేవునిని విశ్వసించాడు.

త్వరలోనే నావ సమస్త సరుకులతో నింపుటకు సిద్ధమాయెను.

ఇప్పుడు జంతువుల విషయమై దేవుడు కొన్ని జంతు జాతుల నుండి ఏడు జంటలను మరికొన్నింటిని రెండేసి జంటలను తీసుకొనెను. పక్షులలో గొప్పవి మరియు చిన్నవాటిని! పొడవైన మరియు చిన్నవైన మృగములు అన్నీ ఓడలోనికి విళ్ళెను.



నోవాహు జంతువులను ఓడలో
నింపుచుండగా ప్రజలు ఆయనపై అరచి
దూషించి యుండియుండవచ్చును. ప్రజలు
దేవునికి వ్యతిరేకముగా పాపము చేయక
మానకుండిరి. వారు ఓడలోనికి
వస్తామని అడగకుండిరి.





చివరికి అన్ని జంతువులు పక్షులు ఓడలోనికి ఎక్కెను. ఓడలోనికి రమ్మని దేవుడు నోవహును ఆహ్వానించెను. “నీవు మరియు నీ కుటుంబము”. నోవాహు, మరియు అతని భార్య, అతని ముగ్గురు కుమారులు మరియు వారి భార్యలు ఓడలోనికి ప్రవేశించిరి. అప్పుడు దేవుడు ఓడ తలుపులను మూసివేసెను.



అటుతరువాత వర్షము వచ్చెను.
గొప్ప ప్రచండ వర్షము నలభై
రాత్రులు నలభై పగలు భూమిని
తడిపెను.



పట్టణములను
మరియు గ్రామములను
వరదనీరు ముంచెను. వర్షము ఆగినప్పుడు,
పర్వతాలు కూడా నీళ్ళ క్రింద ఉన్నాయి.
శ్వాస పీల్చుకునే ప్రతీది మరణించెను.



జలప్రవాహము చాలా ఎత్తునకు వచినందున ఓడ నీళ్ళపై నడిచెను. భహుషా ఓడ చీకటితోనిండెను, భహుషా కుదపబడెను మరియు భహుషా భయముగా ఉండవచ్చు. కాని ఆ ఓడ నోవాహుకు జలప్రవాహము నుండి ఆశ్రయాన్ని ఇచ్చెను.

ఐదు నెలల జలప్రవాహము తరువాత, దేవుడు పొడి గాలిని పంపెను. నెమ్మదిగా, ఆ ఓడ ఆరారాతు పర్వతము మీద నిలిచెను. నీరు తగ్గేఅంతవరకు నోవహూ మరొక నబైరోజులు ఓడలోపల ఉండెను.



నోవాహు ఓడ యొక్క కిటికి తెరచీ ఒక కాకిని ఒక పావురము బయటకు పంపెను.

నివసించుటకు ఆరిన నేల కనబడనందున పావురము తిరిగి నోవహు యొద్దకు వచ్చెను.



ఒక వారము తరువాత, నోవహూ మళ్ళీ ప్రయత్నించెను. పావురము ఒక త్రుంచింపబడిన వలీవ ఆకును నోటిన పట్టుకుని వచ్చెను. తరువాత వారము పావురము వెనుతిరిగిరానందున నోవాహు నేల ఆరినది అని తెలుసుకొనును.

దేవుడు నోవాహుకు ఓడ విడుచుటకు ఇది సమయము అని
చెప్పెను. నోవహూ మరియు అతని కుంటుంబము కలసి
జంతువులను బయటకు దింపిరి.





నోవాహు ఎతో
గొప్ప కృతజ్ఞతగలవాడై
అతడు యెహెూవాకు
బలిపీఠమును కట్టి గొప్ప
జలప్రవాహమునుండి
ఆయనను ఆయన
కుంటుంబమును రక్షించిన
ఆ దేవునిని ఆరాదించెను.

దేవుడు నోవహుకు
అద్భుతమైన వాగ్ధానము
చేసెను. అది మరలా ఎన్నడు
మానవుని పాపములను
తీర్పుతీర్చుటకు జలప్రవాహము
పంపననెను.



దేవుడు ఆయన వాగ్ధానమునకు
ఒక గొప్ప గుర్తును ఇచ్చెను.
దేవుని యొక్క ఆ వాగ్ధానమునకు
గుర్తే ఇంద్ర ధనుస్సు.

నోవహూ మరియు అతని
కుటుంబము జలప్రవాహము
తరువాత నూతన జీవితాన్ని ఆరంభిచెను.
అటుతరువాత అతని వారసుతు భూమి
అంతట ప్రజలతోనింపిరి. ప్రపంచములోని
ప్రజలందరు నోవాహు
అతని



పిల్లలనుండి వచ్చినవారే.

# నోవహు మరియు గొప్ప జలప్రవాహము

దేవుని యొక్క వాక్యమునుండి ఒక కథ, బైబిలు గ్రంథము,

దీనిలో కనబడుతుంది

ఆదికాండము 6-10

"మీయొక్క పద ప్రవేసము కాంతిని ఇస్తుంది."
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది
మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు.

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు,
పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును
సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై
పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని
అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో
మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్ను చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు నా పాపముల కొరకు నీవు మనిషిగా
పుట్టి మరణించి మరియు మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమి
ంచుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదెదను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును.
నేను నీ బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయము చేయుము.
ంల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును
నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!     యెహాను 3:16